# యువ శక్తిని మేల్కొల్పే దిశగా

# ఆన్‌లైన్ క్విజ్

- క్విజ్ కమిటిషన్ లో 16-35సం వయోపరిమితి కలిగిన ప్రతి ఒక్కరూ కూడా పాల్గొనండి
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



శామ్, జూన్23(కెరటం ప్రతినిధి)

సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా నెల జూలై 2వ తేదీ నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం యువతీ, యువకులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో గల కృష్ణవేణి ఇంటర్మీడియట్, నలంద ఇంటర్/డిగ్రీ విద్యా సంస్థలలోని విద్యార్థులను కలుసుకుని రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కు సంబంధించి వివరాలను తెలియజేయడంతో పాటు దగ్గరుండి విద్యార్థులతో ఆన్లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్ చేయించారు.ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ స్థానిక రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్న సందర్భంలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి నియోజకవర్గం వారిగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. అత్యధికంగా యువకులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలు జూలై 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆన్‌లైన్‌లో కొనసాగుతుందని తెలిపారు.జనరల్ నాలెడ్జ్‌ను మెరుగపరుచుకునే లా చేయడం, సాంప్రదాయక విద్యా విధానాల పరిధిని దాటి విభిన్నంగా ఆలో చింపచేయడం, భారతచరిత్ర, తెలంగాణ చరిత, తెలంగాణ ఉద్యమం వంటి వాటిపై అవగాహన కలిగి ఉండేలా ప్రోత్సహించడం కోసం క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








## వెంటనే పోడు పట్టాలివ్వాలి

**కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**

**తెలంగాణ రక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

శామ్, జూన్23(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, కొత్తగూడెం హెడ్ క్వార్టర్‌లో, కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రశాంతి నగర్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ, కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం పోడుదారులకు పట్టా భూములు ఇవ్వాలని, అటవీ హక్కులచట్టాన్ని, రెవిన్యూ చట్టాన్ని సంయుక్తంగా చేసి అర్హులైన ప్రతిపోడు రైతుకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల ద్వారా పంటలు నష్టపోయిన పోడు వ్యవసాయదారులకు నష్టపరిహారం చెల్లించాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న పోడు వ్యవసాయదారులకు నష్టపరిహారంతో పాటు, పోడుదారులకు పట్టాలు చెల్లించాలని తెలంగాణ రక్షణ సమితి తరపున డిమాండ్ చేశారు. కెసిఆర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు, మినిస్టర్లు కుర్చీలు వేసి కూర్చొని ఆయా ప్రాంతాలలో స్వచ్ఛందంగా పోడుదారులకు పట్టాలు పంచుతామని చెప్పినారు. ఆ ప్రక్రియను వెంటనే చేపట్టాలని, లక్షలాది మంది పోడు వ్యవసాయదారులకు న్యాయం చేయాలని, అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ గారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ రక్షణ సమితి డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఆదివాసి విభాగ రాష్ట్ర కన్వీనర్, అశ్వరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సూర్యనారాయణ గారు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి మహ్మద్ సలీం ఖురేషి, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొత్తూరు శంకర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం కన్వీనర్ జక్కం సాయి, కనకం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## హలో జర్నలిస్ట్.. చలో సిద్దిపేట..

- ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్టుల నెట్వర్క్.. రాష్ట్ర మొదటి మహాసభను జయప్రదం చేయండి
- జాతీయ అధ్యక్షులు మల్లేపల్లి లక్ష్మయ్య పిలుపు

శామ్, జూన్23(కెరటం ప్రతినిధి)




తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరు ఐక్యం చేస్తూ అంతర్జాతీయ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఈ నెల 25నఆదివారం సిద్దిపేట జిల్లాలో జరుగునున్న రాష్ట్ర మొదటి మహాసభను జయప్రదం చేయాలని ఐడి జేఎన్ జాతీయ అధ్యక్షులు మల్లెపల్లి లక్ష్మయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం విధి విధానాలపై చేపట్టే కార్యచరణ ప్రణాళికపై ప్రత్యేక తీర్మానాన్ని చేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తొలి రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఐ డి జే ఎన్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య పాల్గొని ప్రసంగించనునట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు సోదరులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.